GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 238 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 23-02-2025 | పేజీలు : 3

## బడ్జెట్ సమావేశాలకు హాజరు కానున్న జగన్

**టీ మీడియా, ఫిబ్రవరి 22, వెలగపూడి :**



మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎల్లుండి నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని నిర్ణయించుకున్నారు .అయితే గత ఎలక్షన్ లో ఓడిన తర్వాత నుండి. ఇప్పటివరకు జరిగిన అసెంబ్లీ సమావేశాలకు వైఎస్ జగన్ హాజరు కాలేదు అనేది మన అందరికి తెలిసిందే.ఎన్నికల్లో 11 సీట్లు మాత్రమే గెలవడంతో.. వైసీపీకి ప్రతిపక్ష హెూదా అనేది లేకుండా పోయింది. అయినా మాకు ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని జగన్ డిమాండ్ చేసారు. కానీ అది జరగలేదు. అందువల్ల అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటూ వచ్చారు.కానీ తాజాగా వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని అధిష్ఠానం ఆదేశాలు ఇచ్చింది. ఈ నెల 24న ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమావేశం కానున్నారు.. అనంతరం వారితో కలిసి శాసన సభ కు వెళ్లనున్నారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదం

## చిక్కుకున్న 8 మంది కార్మికులు

- రంగంలోకి అర్మీ, ఎన్‌డిఆర్ఎస్ బృందం
- సీఎంకి ప్రధాని ఫోన్

**టి మీడియా, ఫిబ్రవరి 21,హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంటలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్(సొరంగం )14వ కిలోమీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కూలింది. పైకప్పు పడి ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మరో 8 మంది లోన చిక్కుకొన్నారు. జరిగిన ఘటన పై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు.వెంటనే మంత్రి ఉత్తమ్ ని,అధికారులు సంఘటన స్థలం కు పంపారు.ప్రధాని మోదీసీఎంకిఫోన్చేసారు.ఇప్పటికే ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు రంగం లోకి దిగాయి.ఆర్మీ కూడా సహాయం చేయనున్నది.

**వివరాలు పరిశీలన చేస్తే..**







శనివారం ఉదయం షిఫ్ట్‌లో సొరంగంలో పనులకు 50 మంది కార్మికులు వెళ్లారు. సొరంగంలో ఏర్పాటు చేసిన రింగ్‌లు కింద పడటంతో ప్రమాదం జరిగింది. ఒక్కొక్కరిగా సొరంగం నుంచి 43 మంది కార్మికులు బయటకు వచ్చారు. ఇంకా సొరంగంలో 8మంది కార్మికులు చిక్కుకున్నారు. సొరంగంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పోలీసుల సాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎడమవైపు సొరంగం వద్ద 4 రోజుల కిందటే మళ్లీ పనులు మొదలయ్యాయి. ఘటనాస్థలంలో నీటిపారుదలశాఖ అధికారులు వివరాలు సేకరిస్తున్నారుఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్, ఎస్పీ, హైడ్రా, అగ్నిమాపక, నీటిపారుదలశాఖ అధికారులను సీఎం ఆదేశించారు. సీఎం ఆదేశంతో ఘటనాస్థలానికి పలువురు మంత్రులు హెలికాప్టర్‌లో వెళ్లారు. మంత్రుల వెంట నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, అధికారులు ఉన్నారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## ఎస్ఎల్‌బిసి ఘటన గురించి ప్రధాని మోదీ ఆరా

- సీఎం రేవంత్‌కి ఫోన్

**టి మీడియా,ఫిబ్రవరి 22, నగర్ కర్నూల్ :**



నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనపైప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి ఫోన్ చేసి ఆరా తీశారు. ముఖ్యమంత్రి గారు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రధానమంత్రి కి తెలియజేశారు. సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని ప్రధానికి వివరించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని ప్రధానమంత్రి గారికి చెప్పారు. సహాయక చర్యల కోసం వెంటనే ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని పంపిస్తామని మోదీ గారు ముఖ్యమంత్రి కి తెలిపారు. పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి వెంటనే మంత్రులను, అధికారులను అప్రమత్తం చేశారు. ఉదయం నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, జూపల్లి కృష్ణారావు తో పాటు డీఐజీ, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులను హుటాహుటిన ప్రమాదస్థలికి పంపించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక అధికారులు, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్ఆర్డీఎఫ్ బృందాలతో పాటు ఇతర సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

## ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఎలా జరిగింది

### సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**టి మీడియా,ఫిబ్రవరి 22,హైద్రాబాద్ బ్యూరో :**



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఘటన స్థలాన్ని సందర్శించి వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , సాగునీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను ముఖ్యమంత్రికితెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితోపాటుఇతరఉన్నతాధికారులు ఉన్నారు.సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను కాపాడేందుకు సహాయక చర్యల్లో మరింత వేగం పెంచాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సూచించారు. గాయపడ్డ వారి పరిస్థితిని ఆరా తీశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించాలని చెప్పారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ప్రమాద స్థలికి చేరుకోనున్నాయని మంత్రి వివరించారు. సహాయక చర్యల విషయంలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారు.

# త్రిభాషా సూత్రం అమలు

## తమిళనాడు, కేంద్రం మధ్య మాటల యుద్ధం

- భాషల మధ్య వైరం సృష్టించొద్దంటూ మోదీ

**టి మీడియా, ఫిబ్రవరి 22,ఢిల్లీ :**



జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం తీవ్ర రూపం దాల్చుతోంది. తేనేతుట్టుపై రాళ్లు వేయవద్దంటూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘాటుగా స్పందించారు. భారతీయ భాషల మధ్య మంటలు పెట్టొద్దంటూ ప్రధాని హితబోధ చేశారు. దిల్లీలో శుక్రవారం నిర్వహించిన అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనం కార్యక్రమంలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

'దేశ భాషల మధ్య ఎన్నడూ వైరం లేదు. అవన్నీ పరస్పరం చేయూతనందించుకుంటూ సుసంపన్న మయ్యాయి. భాషల ప్రాతిపదికన విభేదాలు సృష్టించే యత్నాలు జరిగినప్పుడు భారతీయ భాషా వారసత్వం దీటుగా వాటికి సమాధానమిచ్చింది. భాషాపరమైన దురభిమానాలకు దూరంగా ఉండటం మనందరి సామాజిక బాధ్యత' అని ప్రధాని మోదీ గుర్తు చేశారు.

### రాజకీయాలకు అతీతంగా ఉండాలి'

సమగ్రశిక్షా పథకం కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ గురువారం ప్రధాని మోదీకి సీఎం స్టాలిన్ ఓ లేఖ రాశారు. ఎన్?ఈపీని పూర్తిగా అమలు చేసి త్రిభాషా విధానాన్ని ఆమోదించే వరకు తమిళనాడుకు నిధులు మంజూరు చేయబోమని కేంద్ర విద్యాశాఖమంత్రి చెప్పడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లేఖపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, రాజకీయ అభిప్రాయ భేదాలకు అతీతంగా జాతీయ విద్యా విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌కు శుక్రవారం ఓ లేఖలో సూచించారు. జాతీయ విద్యావిధానం-2020 భాషా స్వేచ్ఛను కలిగి ఉందని, విద్యార్థులు ఇష్టపడే భాష చదివే అవకాశం కల్పిస్తోందని తెలిపారు.

### 'తేనెతుట్టెపై రాళ్లు వేయవద్దు : స్టాలిన్

తమిళ భాషకు, ప్రజలకు, రాష్ట్రానికి నష్టం కలిగించే చర్యలను అనుమతించేది లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి లేఖపై సీఎం స్టాలిన్ ఈ మేరకు స్పందించారు. సమగ్రశిక్షా పథకం కింద తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,152 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేయాలని పునరుద్ఘాటించారు. 1965లో ఎగసిన హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ, తేనెతుట్టెపై రాళ్లు వేయరాదని హెచ్చరించారు. తమిళనాడులో ద్విభాషా సూత్రాన్నే (తమిళం, ఆంగ్లం) అమలు చేస్తామని ఉపముఖ్యమంత్రి ఉదయనిధి కూడా తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని విపక్ష ఏఐఏడీఎంకే కూడా త్రిభాషా సూత్రం అమలును వ్యతిరేకిస్తోంది. మరోవైపు బీజేపీ తమిళనాడు శాఖ 'గెటవుట్ స్టాలిన్' అంటూ సీఎంకు వ్యతిరేకంగా ఆన్‌లైన్ ప్రచారాన్ని ప్రారంభించింది.

## ఐపీఎస్ లకు షాకిచ్చిన కేంద్ర హెూం శాఖ

- 24 గంటల్లో ఏపీలో రిపోర్ట్ చేయండి..!

**టీ మీడియా, ఫిబ్రవరి 22, ఢిల్లీ:**





తెలంగాణలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ముగ్గురు ఐపీఎస్‌లకు కేంద్ర హెూం శాఖ షాకిచ్చింది. ప్రస్తుతం ఉన్న పోస్టుల నుంచి రిలీవ్ చేస్తూ.. 24 గంటల్లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ముగ్గురు ఐపీఎస్‌లు ఎవరంటే.. అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతి. ఈ ముగ్గురిని వెంటనే రిలీవ్ చేయాలని హెూం శాఖ ఆదేశాలిచ్చింది. డీజీ అంజనీ కుమార్ ఏపీ క్యాడర్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు. ఆయన తెలంగాణ డీజీపీగా కూడా గతంలో పనిచేశారు. అభిషేక్ మహంతి ప్రస్తుతం కరీంనగర్ సీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అభిలాష బిస్త్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అంజనీ కుమార్, అభిలాష బిస్త్ డీజీ ర్యాంక్‌లో ఉండగా, అభిషేక్ మహంతి ఎస్పీ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు.కాగా ఈ ముగ్గురికి కేవలం 24 గంటల సమయం మాత్రమే ఇచ్చిన కేంద్ర హెూం శాఖ వెంటనే ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే ఈ ఆదేశాలపై ఐపీఎస్‌లు కొంత సమయం కావాలని కోరే అవకాశం ఉంది. మూడు నెలల క్రితం ముగ్గురు ఐఏఎస్ అధికారులను ఇలాగే బదిలీ చేసింది కేంద్ర ప్రభుత్వం. తాజాగా ఈ ముగ్గురు ఐపీఎస్‌లకు షాక్ ఇచ్చింది. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి వీళ్లు ఇక్కడే ఉన్నారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో ఈ ముగ్గురిని కూడా కేంద్రం ఏపీకి అలాట్ చేసింది. కానీ, ఆ నిర్ణయాన్ని వీరు ముగ్గురు సవాల్ చేస్తూ క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడ వీరి అలాట్‌మెంట్‌కు సంబంధించిన వాదనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.


## కుమారుడి చేతిలో తండ్రి హతం

- బస్టాప్‌లో తండ్రిపై కత్తితో దాడి

**టీ మీడియా, ఫిబ్రవరి 22, మేడ్చల్ :**



ఈనెల 16న మేడ్చల్ జాతీయ రహదారి-44పై పట్టపగలు అన్నను తమ్ముడు చంపిన ఘటన మరువకముందే ఇలాంటి ఘటనే మరొకటి చోటుచేసుకుంది. మేడ్చల్ జిల్లా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాప్? వద్ద దారుణం చోటు చేసుకుంది. తండ్రిపై కుమారుడు కత్తితో దాడి చేసి హతమార్చాడు.నిందితుడి అరెస్ట్ : బస్టాప్? వద్ద ఉన్న తండ్రిపై దాడి చేసి సుమారు 10-15 కత్తితో పొడవడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే బాధితుడిని పక్కనే ఉన్న శ్రీకర ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను చనిపోయినట్లు డాక్టర్లు ప్రకటించారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. తండ్రి మొగిలి మద్యానికి బానిసై రోజు ఇంట్లో గొడవ చేస్తున్నాడని కుమారుడు సాయి ఈ చర్యకు పాల్పడ్డట్లు తెలుస్తోంది. ఇవే కాకుండా కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాల కారణాలు కూడా మొగిలి హత్యకు కారణాలుగా పోలీసులు గుర్తించారు.సీసీటీవీలో రికార్డు : మృతిచెందిన వ్యక్తిని సికింద్రాబాద్ లాలా పేటకు చెందిన ఆర్?ఎల్? మొగిలిగా, నిందితుడిని అతని కుమారుడు సాయి కుమార్? అని తెలిపారు. సాయి కుమార్ కత్తితో దాడి చేస్తున్న దృశ్యాలు ఘటనా స్థలంలో ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.బస్టాప్ వద్ద పట్టపగలే జరిగిన ఈ హత్య స్థానికులను కలవరానికి గురిచేసింది. వారం రోజుల్లో ఇలాంటి ఘటన జరగడం ఇది రెండొవది. సరిగ్గా వారం క్రితం మేడ్చల్ జాతీయ రహదారి-44పై పట్టపగలే అన్నను అతని సొంత తమ్ముడు, మరో బంధువు కలిసి అందరూ చూస్తుండగానే పొడిచి చంపారు. నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కు పంపినా రాజధానిలో ఇంత దారుణమైన ఘటనలు జరగడం సామాన్య ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి.



## ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీగా శక్తికాంతదాస్

**టీ మీడియా, ఫిబ్రవరి 22, ఢిల్లీ:**

ఆర్‌బీఐ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాని నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర నియామకాల కమిటీ సెక్రటేరియట్ అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని కేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ వెల్లడించింది.తమిళనాడు కేడర్‌కు చెందిన 1980 బ్యాచ్ విశ్రాంత ఐఏఎస్ అధికారి శక్తికాంతదాస్. ఆయన 2018 డిసెంబరు నుంచి ఆరేళ్లపాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా వ్యవహరించారు. అంతకు ముందు ఆయన రెవెన్యూ, ఆర్థిక వ్యవహారాల విభాగాల్లో కార్యదర్శిగా

మిగతా 3లో..

# పామాయిల్ సాగును పెంచాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :**

దేశంలో ఉన్న మంచి నూనె కొరతను అధిగమించి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగేందుకు అత్యధికంగా పామాయిల్ సాగుని పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి దేవరకద్ర నియోజకవర్గంలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో ప్రీయునిక్ సంస్థ ద్వారా నిర్మించనున్న పాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పామాయిల్ రైతులతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు వంట నూనె ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. ఇప్పుడు భూమి పూజ చేస్తున్న పామాయిల్ కంపెనీ. ఆగష్టు 15 నాటికి ప్రారంభోత్సవం చేస్తామని అదేవిధంగా బీచ్ పల్లి వద్ద ఉన్న వేరు సెనగ ఆయిల్ కంపెనీని మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీగా ఇదే సంవత్సరంలో ప్రారంభించుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేయించి ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ స్థాపించడం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు. రైతులు పంట మార్పిడి వైపు అలోంచించాలని వనపర్తి జిల్లాలో 11 వేల ఎకరాల్లో సాగుకు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ప్రణాళిక సంఘం



ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజలు ఎన్నో రోజుల నుంచిఎదురుచూస్తున్న పామాయిల్ కంపెనీ ఎట్టకేలకు ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రీయునిక్ సంస్థను కోరారు. జిల్లాలో ఇది వరకే సాగు చేసిన పంటకు గెలలు కోతకు వస్తున్నాయని, వాటిని కోసిన 24 గంటల్లో అయిల్ గా మార్చాల్సి ఉంటుందని లేనియెడల అది పనికిరాకుండా పోతుందన్నారు. భారత దేశం వంటనూనెలు, పప్పు దినుసుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. భుత్పూర్ అడ్డాకుల మధ్య మరో మార్కెట్ యార్డు మంజూరు చేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. మండలాల్లో వ్యవసాయ అధికారులకు కార్యాలయాల కొరత ఉందని వాటిని మంజూరు చేయాలని, రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయాలని కోరారు. ఆయిల్ పామ్ కంపెనిలో పనిచేసేందుకు ఈప్రాంత ప్రజలకే ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన వన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం మాట్లాడారు.అంతకు ముందు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఉప వైద్య కేంద్ర భవనం, మోజర్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 8.38 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వ్యవసాయ గోదాముల సముదాయానికి శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా పెబ్బరులో రూ. 5.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మరో వ్యవసాయ గోదాము 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగినది, రూ. 44 లక్షల వ్యయంతో వ్యవసాయ కార్యాలయ అదనపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. రూ. 3.00 కోట్లతో పెబ్బేరులో ఇంతకుముందు కాలిపోయిన మార్కెట్ యార్డు గోదాము పునర్నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.అనంతరం గోపాల్ పేట మండలం బుద్దారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామిని దర్శనం చేసుకున్నారు. అక్కడే గోపాల్ పేట మండలం పోల్కేపాడ్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డు, ఘనపూర్ మార్కెట్ యార్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అదనపు కలక్టర్ రెవెన్యూ జి . వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం , వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, పి. ఏ.సి.ఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్"

**టీ మీడియా,ఫిబ్రవరి 22,గోదావరిఖని :**



రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ,క్యూర్టీ సిబ్బంది,అధికారులకు శనివారం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం కు సీపీ హాజరై స్పెషల్ పార్టీ,క్యూర్టీ సిబ్బంది తో మాట్లాడి సమస్యలను,వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది అడిగిన వినతిలను, సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు.ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.....స్పెషల్ పార్టీ,క్యూర్టీ పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది క్రమ శిక్షణ,ప్రణాళికబద్దంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది.కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు.సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలీస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్ కి వెళ్ళినప్పుడు ఇబ్బందుల ఉంటె సంబందిత అదికారులకు తెలియచేయాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు.సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది.చెడు వ్యసనాలకు,చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే,పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ.రాజు,ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్,ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల గోడపత్రిక విడుదల

**టీ మీడియా,ఫిబ్రవరి 22, ఆత్మకూరు :**

ఆత్మకూరు పట్టణంలో శనివారం రోడ్లు భవనాల అతిథి గృహం నందు పరమేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పరమేశ్వరి జాతర మహోత్సవంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డి వెంకట నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సాయి వెంకట రాఘవ, ఆలయ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నాగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , పరమేష్, నల్లగొండ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడు మృతి

- జిల్లెల చిన్నారెడ్డి, ఆదిత్య రెడ్డి సంతాపం

**టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణం ఆరో వార్డుకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు ఉదరి అశోక్ మృతి చెందడం జరిగింది. అశోక్ మృతి చెందిన విషయం వార్డ్ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ,ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేషనల్ అధ్యక్షుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వారి అంత్యక్రియలకు తిరుపతయ్య ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయం పంపించారు. అశోక్ మృతి పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వమని కాంగ్రెస్ నాయకులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాంగిర్, సాహెబ్ ,శ్రీనివాసులు ,రాములు , బాలరాజు, నాగరాజు ,బాలకృష్ణ ,మన్యం తదితరులు పాల్గొన్నారు.

## గానుగలు నిర్వహిస్తున్న వారికి ఉచిత విద్యుత్

- లెక్కల నగేష్

**టీ మీడియా,ఫిబ్రవరి 22, పెద్దపల్లి :**




పెద్దపల్లి డిజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో గాండ్ల తిలకుల దేవ తెలికుల యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు లెక్కల నగేష్ శనివారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గాండ్ల కులస్తులకు కార్పొరేషన్ మంజూరి,నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ,నూనె మిల్లులు స్థాపనకు సబ్సిడీ రుణాల గురించి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేయాలని తెలిపారు.గాండ్ల కులస్తులు గానుగ నూనె తీయడం ద్వారా జీవనోపాధి పొందుతున్న వారు పూర్తిగా వారి జీవనోపాధిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని చేతివృత్తుల జాబితాలో ఉన్న కులవృత్తి పూర్తిగా కనుమరుగైపోతుందని నేటి సమాజం కల్తీ నూనెలతో అనారోగ్యంతో బాధపడుతున్న యువతరానికి,భావితరాలకు స్వచ్ఛమైన నూనె అందించే గాండ్ల కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక నిధులను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల గాండ్ల తెలికుల యువజన సంఘం రాష్ట్ర నాయకులు బొల్లం అనిల్,నాయకులు వెన్నంపల్లి శ్రీనివాస్, వెన్నంపల్లి శరత్,వెన్నంపల్లి శశిధర్,జక్కం శ్రావణ్ లు పాల్గొన్నారు.



## చెత్త సేకరణ పన్ను ఎత్తివేయాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్

**టీ మీడియా , ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :**

వనపర్తి మున్సిపాలిటీ లో పన్నుల బాదుడు మాని, ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి. గతంలో అక్రమంగా తీర్మానం చేసిన చెత్త సేకరణ పన్ను రద్దు చేయాలి. అలాగే వార్డులలో అనవసరపు బోర్లు, వన్ ఇంచ్ పైపులైన్ల అవినీతి పై చర్యలు తీసుకోవాలని శనివారం అఖిల పక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో చెత్త పన్ను సేకరణ పై పన్ను విధిస్తే ఇక్కడున్న మున్సిపాలిటీ కూడా తీర్మానం చేయడం జరిగింది. వీరిని చూసి అక్కడక్కడ చెత్త పన్ను సేకరణ పనులు వేయడం జరిగింది. కానీ ప్రభుత్వం మారాక గద్వాల్, మహబూబ్నగర్లలో చెత్త పన్ను సేకరణ ఎత్తి వేశారు. ఇప్పుడు పక్క రాష్ట్రం ఏపీలో కూడా నూతన ప్రభుత్వం చెత్త సేకరణ పనులు ఎత్తివేసింది. మరి వారిని చూసి చెత్త సేకరణ పనులు వేసిన మన వనపర్తి మున్సిపాలిటీలో అలాగే ఉన్నది. అదీకాక ఒక ఇంట్లో ఐదు పోర్షన్లు ఉంటే ఐదు పోర్షన్లకు టాక్స్ వసూలు చేస్తూ అవినీతికి పాల్పడ్డారు. గతంలో మేము పలుమార్లు కలెక్టర్ కి ,మిగతా అధికారులకు విన్నవించుకున్నాము.కౌన్సిల్ ముగిసే ముందు జేబులు నింపుకోవడానికి ఇష్టానుసారంగా బోర్లు వేసి, ప్రతి వార్డ్ లో ఐదు లక్షల వరకు 1 ఇంచ్ పైపులైన్లు వేసుకునేందుకు తీర్మానం చేశారు. దాని వలన వనపర్తి లోని ఇళ్లలో బోర్లన్ని ఎండిపోతాయి. ఈ అవినీతిపై విచారణ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు, వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సతీష్, గౌనికాడి యాదయ్య, శివకుమార్, రమేష్, వేణు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

**టీ మీడియా ,ఫిబ్రవరి 22 ,ఆత్మకూరు :**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె విజయరాములు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో బాబా కాలనీలో నీ టీఎన్జీవో బిల్డింగ్ పక్కనఉన్న 20 ఫీట్ల రోడ్డుకు అడ్డంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమ కట్టడాన్ని చేస్తున్న మాజీ ఎంపీపీ పై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా బాబా కాలనీలో నిర్మించిన వెంచర్లో 10% ల్యాండ్ పూర్తి వివరాలు ఇవ్వాలని ఆత్మకూరు పట్టణంలో అనేక వెంచర్ల లో ఉన్న 10% ల్యాండ్ కమ్యూనిటీ పర్పస్ కోసం ప్రజల అవసరాల కోసం 10% ల్యాండ్ వెంచర్ల లో తప్పనిసరిగా ఉండాలని అది మున్సిపాలిటీ పరిధిలో అప్పటి గ్రామ పంచాయతీ ఇప్పటి మున్సిపాలిటీ పరిధిలో ఉండాలి కానీ ఈ ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాదారుల చేతులకు అసెస్మెంట్ నెంబర్లు ఇచ్చి మున్సిపల్ కమిషనర్లు టిపివోలు పర్మిషన్లు ఇచ్చి 10% ల్యాండ్లను కబ్జా గార్ల చేతుల్లో పెట్టారు. కాబట్టి వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల సహాయ కార్యదర్శి కే మోష అమరచింత మండల కార్యదర్శి అబ్రహం ,భాస్కర్, ఏఐవైఫ్ నాయకులు ఎండి కుతుబ్, రవీందర్, శేఖర్, గీతమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ బ్యాన్‌లో భాగంగాస్పెషల్ టీం ఏర్పాటు

**టీ మీడియా, ఫిబ్రవరి22,మేడ్చల్ :**



ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా శనివారం దుంది గల్ మున్సిపల్ పరిధిలో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి, ప్లాస్టిక్ బ్యాన్ రైడ్ లను నిర్వహించినారు, ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హోటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి 12700/-, పెనాల్టీ విధించారు, అదేవిధంగా ప్లాస్టిక్ బదులు అందరూ, జూటు బ్యాగులు, చేతి కర్ర సంచులు వాడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, రామచందర్ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫేక్ సర్టిఫికెట్లతో వ్యవసాయ శాఖలో ఉద్యోగాలు

- ఇద్దరు అరెస్టు

**టీ మీడియా, ఫిబ్రవరి 22, గద్వాల:**




నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని గద్వాల డీఎస్పీ మొగులయ్య తెలిపారు. ఫేక్ సర్టిఫికెట్లతో నరేశ్ కుమార్ అనే వ్యక్తి 2017లో గద్వాల జిల్లా మల్దకల్ వ్యవసాయ శాఖలో ఉద్యోగం పొందాడనే వ్యవహారం ఇటీవల బయటకు పొక్కింది. గద్వాల జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.నరేశ్‌కుమార్ తరహాలోనే పెరుమాల నాగరాజు కూడా ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. మధ్యవర్తి బాలకృష్ణ ద్వారా అతను ఈ ఉద్యోగం పొందినట్లు తెలిసింది. దీంతో ఏఈవో నరేశ్‌కుమార్, నాగరాజులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మొగులయ్య ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. నిందితులు ఒక్కొక్క ధ్రువపత్రానికి రూ.90వేల నుంచి రూ.1.20 లక్షల వరకు ఖర్చు చేశారని తెలిపారు. యూపీలోని పలు యూనివర్సిటీల నుంచి వీళ్లు అగ్రికల్చర్ డిప్లొమో చేసినట్లుగా నిర్ధారించామన్నారు. వీరికి ఉద్యోగం ఇప్పించిన మధ్యవర్తి బాలకృష్ణ పరారీలో ఉండటంతో పూర్తి సమాచారం బయటకు రాలేదని తెలిపారు. విచారణ అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు.ఉత్తరప్రదేశ్ లోని, పరిదాపూర్, హాజీపూర్ యూనివర్సిటీ అండి యూనివర్సిటీ, నుండి అగ్రికల్చర్ డిప్లమా పట్టాలు పొందినట్లు నిర్ధారణకు రావడం జరిగిందని విచారణ అనంతరం పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని గద్వాల డిఎస్పి మొగిలయ్య అన్నారు.

## భార్యపై భర్త దాడి..చికిత్స పొందుతూ మృతి

**టీ మీడియా,ఫిబ్రవరి 22,గోదావరిఖని :**



గోదావరిఖనికి చెందిన ఆవుల గట్టయ్య (హొంగార్డు) తన భార్య రామలక్ష్మిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో రామలక్ష్మి చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించింది.గట్టయ్యకు ఉన్న వివాహేతర సంబంధం విషయంలో నిత్యం రామలక్ష్మిని వేధించేవాడు.ఈ విషయంలో నిలదీసిన భార్యను ఆగ్రహంతో గొంతు నులిమి దాడి చేసి గాయపరిచాడు.ఘటనపై వన్ టౌన్ సీఐ రవీందర్ నిందితుని అరెస్టు చేసినట్లు తెలిపారు.



## నరహరి ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**టీ మీడియా,ఫిబ్రవరి 22గోదావరిఖని :**

గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సీనియర్ ఐఏఎస్ అధికారి నరహరి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నరహరి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా కౌశిక హరి హాజరయ్యారు.ప్రత్యేక అతిథులుగా డివై జీఎం కిరణ్ బాబు,హనుమంత్ రావు పర్సనల్ డివై జీఎం పాల్గొన్నారు.నరహరి ఐఏఎస్ సేవలను స్మరించుకుంటూ.ఈ సందర్భంగా కౌశిక హరి మాట్లాడుతూ..పరికిపండ్ల నరహరి ఐఏఎస్,తమ సమాజ సేవతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు.యువతను క్రీడల ద్వారా ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం గొప్ప కార్యక్రమం అని అన్నారు.స్పాన్సర్ల మద్దతుతో భారీ టోర్నమెంట్,ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి బంగారు స్వామి,రెనీ హాస్పిటల్,విష్వనాథ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,నిఖిల్ వంటి ప్రముఖులు స్పాన్సర్‌గా మద్దతు అందించారు.

## ఘనంగా వివాహ వార్షికోత్సవం వేడుకలు

- నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు

**టీ మీడియా పిబ్రవరి 22:ఎండపల్లి:**



తెలంగాణ ఆర్యవైశ్య నిరుపేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో మండలం లోని రాజారాం పల్లి లో ఆర్యవైశ్య ముద్దు బిడ్డ, కేంద్ర పర్యాటక సంస్కృతిక శాఖ రాజ్యసభ సభ్యులు టీ జి వెంకటేష్,రాజ్యలక్ష్మి,వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని కేకులు కట్ చేసి పండ్లు,స్వీట్ లు పంపిణి చేశారు. తదానంతరం నిరుపేద కుటుంబం అయిన సోమ శ్రీనివాస్ కు 25,కిలోల బియ్యం అందించారు.ఈ సందర్బంగా రమేష్ గుప్తా మాట్లాడుతూ. పెనుగొండ లోని వాసవి మాత దేవత ఆత్మార్పన దినాన్ని పురస్కరించుకొని ఆంధ్ర సీఎం చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించడం లో ఆర్యవైశ్య ముద్దుబిడ్డ అయిన టీజీ వెంకటేష్ పాత్ర ఎంతో ఉంది అని కొనియాడారు ఈ కార్యక్రమంలో టీ డి పి పార్టీ సీనియర్ నాయకులు రాయించు సదాశివ్ గుప్తా,అక్కినపల్లి రవి కిరణ్, సత్యనారాయణ, సంతోష్ గుప్తా,రేణిగుంట్ల సతీష్ గుప్తా,అజయ్ గుప్తా,ముత్యం శ్రీను గుప్తా,కాసం విజయ్ గుప్తా,లక్ష్మణ్ గుప్తా, ఇరుకుల్ల సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే తండ్రిని పరామర్శించిన మాజీ మంత్రులు

**టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :**

కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స అనంతరం వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలిసి శినివారం మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ లక్ష్మా రెడ్డిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారితో పాటు బీఆర్ ఎస్ రాష్ట నాయకులు అభిలాష్ రావు ,మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి ,పెంట్లవెల్లి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు ,బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ ,సురేందర్ గౌడ్ ఉన్నారు.

# దేశవ్యాప్తంగా కులగణన రాహుల్ లక్ష్యం

- తొలి అడుగుగా తెలంగాణ
- ఆ ఘనత నాకు దక్కడం అదృష్టం
- బిసి నేతల సమావేశంలో రేవంత్ రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 22, హైదరాబాద్,**

కులగణన విషయంలో ఎంతో మంది రాష్ట్రానికి సీఎంలుగా పనిచేసినా ఎవరికీ రాని అవకాశం తనకు వచ్చిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ మోడల్‌ను దేశం మొత్తం అమలు చేయాలనే కార్యాచరణను రాహుల్ గాంధీ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రజాభవన్ లో ఇవాళ జరిగిన బిసి నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ొ% అందుకే బీజేపీ నేతలు కులగణనను తప్పుబడుతున్నారన్నారు. కులగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీసీలదేనని.. అంతా తానే చూసుకుంటానని అనుకోవడం సరికాదని తెలిపారు.ఎన్నో జాగ్రత్తలు తీసుకుని శాస్త్రీయంగా కులగణ సర్వే నిర్వహించామని లెక్కలు తప్పు అని కొందరు విమర్శిస్తున్నారని.. ఎక్కడ తప్పు ఉందో బీఆర్ఎస్, బీజేపీ నేతలు చెప్పాలని సవాల్ విసిరారు. న్యాయపరంగా ఇబ్బందులు రావొద్దనే రెండోసారి కులగణన సర్వేకు అవకాశం కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.స్వాతంత్రం వచ్చాక ఇప్పటి వరకు బీసీల లెక్కలు ఎవరూ తీయలేదని గుర్తు చేశారు రేవంత్. రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాలు డిమాండ్ చేయకముందే రాహుల్ హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ హామీ మేరకు సీఎంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసానికి తాను పూనుకున్నట్లుగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకలజనుల సర్వే పేరుతో కేసీఆర్ కాకి లెక్కలు చెప్పారని ఆ సర్వేలో తప్పులు ఉన్నాయి కాబట్టే లెక్కలు అధికారికంగా బయట పెట్టలేదని అన్నారు.150ఇళ్లను క్లస్టర్‌గా తీసుకుని అత్యంత పకడ్బందీగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పారదర్శకంగా సర్వే చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో తప్పులు ఎక్కడ ఉన్నాయో చూపించాలని సవాల్ విసిరారు. గణాంకాలు మా ఇష్టపూర్వకంగా తాము రాయలేదని.. ఇంటి యజమాని స్వయంగా చెప్పిన లెక్కలే మా సర్వేలో ఉన్నాయని స్పష్టం చేశారు.తమ లెక్కలను తప్పని చెప్పే వాళ్లు ఎక్కడైనా వెరిఫై చేసుకోవచ్చని అన్నారు. పారదర్శకంగా సర్వే చేస్తే విపక్షాలు తప్పని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కామెంట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు వివరాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓసీల సంఖ్యను కేసీఆర్ తన సకలజనుల సర్వేలో 21శాతంగా చూపించారని వాస్తవానికి తాము చేపట్టిన సమగ్ర సర్వేలో వారు 17శాతమే ఉన్నట్లుగా తేలిందన్నారు. ఇక్కడే తప్పు ఎవరు చేశారో తేటతెల్లం అవుతోందని సెటైర్లు వేశారు. గుజరాత్ లో ముస్లింలను బిసిలలో మోడీ కలిపారని అంటూ తమ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లింలను బీసీల్లో కలిపితే బండి సంజయ్ ఎట్లా విమర్శిస్తారని ఫైర్ అయ్యారు.

# సందడిగా గ్రేప్ ఫెస్టివల్

- తోటలో నచ్చిన ద్రాక్ష తెంపుకోవచ్చు

**టీ మీడియా, ఫిబ్రవరి 22, హైదరాబాద్, :**



ఎప్పుడు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న ద్రాక్ష మేళా వచ్చేసింది. హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ ద్రాక్ష పరిశోధన స్థానం క్షేత్రంలో గ్రేప్ ఫెస్టివల్ సందడిగా జరుగుతుంది. జంట నగరాల నలుమూలల నుంచి ద్రాక్ష ప్రేమికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి క్షేత్రం అంతా తిరుగుతూ పండ్ల రుచులు ఆస్వాదిస్తున్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా ద్రాక్ష పంట మార్కెటింగ్ సీజన్ మొదలైన నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా కేవలం రెండు మూడు రకాల ద్రాక్ష పండ్లు మాత్రమే దర్శనమిస్తాయి. అదే ఈ పరిశోధన క్షేత్రంలో శాస్త్రవేత్తలు రూపొందించిన 65 రకాలు పండ్లు లభ్యమవుతోన్నాయి. వాటిని సందర్శకులు స్వయంగా తెంపుకుని రుచి చూసి కొనుగోలు చేస్తున్నారు. గ్రేప్ మేళా చాలా బాగుందని నగరంలో సైతం ద్రాక్ష తోటలు, సాగు విధానం, పండ్లు పండించిన పద్ధతులు చూసి ఆశ్చర్యపోతున్నామని సందర్శకులు చెబుతున్నారు.

**గ్రేప్ ఫెస్టివల్ తిలకించేందుకు**

వాతావరణ మార్పులు, ఇతర కారణాల రీత్యా రాష్ట్రంలో ద్రాక్ష సాగు తగ్గిపోతుంది. దీంతో రైతుల్లో అవగాహణ కల్పించేందుకు శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రత్యేక చొరవ తీసుకుని ఈ మేళా నిర్వహిస్తోంది. ప్రతి ఏటా నిర్వహిస్తోన్న గ్రేప్ ఫెస్టివల్ తిలకించేందుకు దూర ప్రాంతాల నుంచి సైతం ఔత్సాహికులు వచ్చి ద్రాక్ష పండ్లు కొనుగోలు చేస్తున్నారు. విద్యార్థులకు విజ్ఞానం, రైతులకు అవగాహణ, పండ్లలో ఉండే పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాల పట్ల ఆసక్తి పెంపొందించడం లక్ష్యంగా ఈ మేళా సాగుతోంది. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోందని నిర్వాహకులు అంటున్నారు.65 రకాలు పండ్లు : సహజ సిద్ధంగా శాస్త్రవేత్తల పర్యవేక్షణలో పరిశోధనల కోసం ద్రాక్ష పంట సాగు, బహుళ రకాలతో ఉత్పత్తి చేసిన పండ్లు నాణ్యత, మన్నిక దృష్ట్యా అవి కొనుగోలు చేయడానికి నగరవాసులు పోటీపడుతోన్నారు. ఖరీదు ఎక్కువైన వెనుకాడటం లేదు. ఈ ద్రాక్ష పండ్ల రకాల ప్రదర్శన, విక్రయాలు జోరుగా సాగుతోన్నాయి. విజ్ఞానం, ఆహ్లాదం పొందాలనుకునే ప్రతి ఒక్కరూ ఏ మాత్రం వీలున్నా ఈ గ్రేప్ ఫెస్టివల్ సందర్శించి అనుభూతులు ఆస్వాదించాలని ద్రాక్ష పరిశోధన అధిపతి డాక్టర్ సురేష్ కుమార్‌రెడ్డి చెబుతున్నారు. వారాంతపు సెలవు రోజుల్లో నగరవాసులు అధిక సంఖ్యలో ఈ గ్రేప్ ఫెస్టివల్ సందర్శించి మరింత సందడి చేస్తారని నిర్వాహకులు అంటున్నారు.

## వివాహ వార్షికోత్సవంలో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా, ఫిబ్రవరి22, మేడ్చల్:**



చిత్తారమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ అంతయ్య గౌడ్,శోభారాణిల 54వ వివాహవార్షికోత్సవంలో కెకెఎమ్ ట్రస్ట్ చైర్మన్%డ%కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ ఆ పుణ్యదంపతులకు 54వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభు గౌడ్, నర్సింహా, బాలరాజ్, విజయ్ కుమార్, మహేందర్, నర్సింగరావు, అశోక్, హరి, వంశీ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ

**టీ మీడియా, ఫిబ్రవరి ,22, వనపర్తి బ్యూరో :**

కొత్తకోట లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం నందు జే.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఐదవ తరగతిలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమం గత రెండు నెలల నుండి ఉపాధ్యాయులు సి.ఏ.అనిల్ , భాను, జే.అనిల్ ల సహకారంతో శిక్షణ ఇవ్వగా చివరి రోజు కోచింగ్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ %డ% మానిటరింగ్ కమిటీ సభ్యులు జె.యం. మిషేక్ విద్యార్థులకు ప్యాడ్లు ,పెన్నులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు అమృతరాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతి ఒక్కరు కూడా సీటు సాధించి , విజయం పొందాలని , చదువుకు అధిక ప్రాధాన్యత నివ్వాలని, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సతీష్ రాజు, కర్ణ కుమార్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోటింగ్ ఏర్పాటుకు పరిశీలన

**టీ మీడియా ,ఫిబ్రవరి 22, ఆత్మకూర్:**



శ్రీశ్రీశ్రీ స్వయంభు చర్ల పరమేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే ఆదేశాలతో తెలంగాణ టూరిజం డిపార్ట్మెంట్, దేవస్థానం కమిటీ మెంబర్స్ బోటింగ్ కావలసిన స్థలాన్ని, తగు జాగ్రత్తలను పరిశీలించడం జరిగింది. అతి త్వరలో గుడి దగ్గరకి సిబ్బందితో కూడిన బోట్స్ వస్తాయని టూరిజం డిపార్ట్మెంట్ డిప్యూటీ మేనేజర్ జుంకీలాల్, బోట్ ఆపరేటర్ భాస్కర్ వచ్చి పరిశీలించారు . ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకట నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సాయి రాఘవేంద్ర, మనీ వర్ధన్ రెడ్డి అక్షర నాగేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీగా శక్తికాంతదాస్

**(మొదటిపేజీ తరువాయి..)**

పనిచేశారు. పదవీ విరమణ అనంతరం 15వ ఆర్థిక కమిషన్ సభ్యుడిగా, జీ20 షెర్పాగానూ వ్యవహరించారు. నాలుగు దశాబ్దాలకుపైగా (42 సంవత్సరాలపాటు) పాలనాపరంగా పలు విభాగాల్లో పనిచేసిన అనుభవం ఆయన సొంతం. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలులోనూ శక్తికాంతదాస్ కీలక పాత్ర పోషించారు.దిల్లీ విశ్వవిద్యాలయంలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన శక్తికాంత దాస్ ఆర్థిక మంత్రిత్వ శాఖలో సుదీర్ఘకాలం పనిచేశారు. మొత్తంగా 8 కేంద్ర బడ్జెట్ల తయారీలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అంతేకాదు ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ), న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ), ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ)ల్లో ఇండియాస్ ఆల్టర్నేటివ్ గవర్నర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీకి ప్రిన్సిపల్ సెక్రటరీ-1గా గుజరాత్ కేడర్‌కు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారి పీకే మిశ్రా పనిచేస్తున్నారు. ఆయన 1972 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి. ఇప్పుడు శక్తికాంత దాస్ నియమితులయ్యారు.



## రోడెక్కిన గ్రూప్ 2 అభ్యర్థులు

**టీ మీడియా, ఫిబ్రవరి 22,విశాఖ :**

రోస్టర్ విధానం ప్రకటించకుండా గ్రూప్ 2 పరీక్ష నిర్వహిస్తున్నారని గ్రూప్ 2 అభ్యర్థులు విశాఖలో రోడెక్కారు. రోస్టర్ సవరించకుండా గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు ఎపిపిఎస్సి సిద్ధమవుతుండటంతో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోస్టర్ సరిచేసిన తరువాతే గ్రూప్ -2 ఎగ్జామ్స్ నిర్వహించాలని, అప్పటివరకు గ్రూప్-2 ఎగ్జామ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం ఇసుక తోట జాతీయ రహదారిపై బైటాయించి రాస్తారోకో చేశారు. పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## నిధుల స్వాహా-భార్యాభర్తలకు జైలు శిక్ష

**టీ మీడియా, ఫిబ్రవరి 22, తిరుపతి :**



తిరుపతిలోని బాలాజీ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు లో అకౌంటెంట్, క్యాషియర్ గా పనిచేస్తూ దేళ్లక్రితం రికార్డులను తారుమారు చేసి రూ కోటి 13 లక్షల నిధులు కాజేసిన నేరంపై అరెస్టు అయిన భార్యాభర్తలకు ఈరోజు తిరుపతి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది.పోలీసుల కథనం మేరకు ఈ కేసు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి బాలాజీ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ లో పని చేస్తున్న అకౌంటెంట్ గా , క్యాషియర్ గా పనిచేస్తున్న డి నాగమణి, నాగరాజు బాబు లపై 2002 %-% 2006 సంవత్సరాల మధ్యకాలం పెద్ద ఎత్తున నిధుల గోల్ మాల్ చేశారనే కేసు నమోదైంది వారిద్దరినీ రికార్డులను తారుమారు చేయడం ద్వారా రూ 1,13,39,000/- కాజేసి వాడుకున్ననేరంపై ఆ బ్యాంకు మేనేజర్ మునిరామయ్య పిర్యాదు చేశారు, ఆ మేరకు 2008 లో ఐ పి సి 409, 420 120(%ఎ%), 464 477 (ఎ ) సెక్షన్ ల కింద తిరుపతి క్రైం పోలీసులు అరెస్టు చేశారు ఆ కేసు ని విచారించిన తిరుపతి 5 వ అడిషనల్ సివిల్ గౌరవ జడ్జి జస్టిస్ వై .సరిత ఈరోజు వారిద్దరికీ శిక్షలు విధిస్తూ తీర్పునిచ్చారు.ఆ మేరకు కేసు లోని మొదటి ముద్దాయి అయిన డి .నాగమణి వారికి 2 సం.ల జైలు శిక్ష , 10 వేల రూపాయల జరిమానా డబ్బులుచెల్లించని యెడల 6 నెలల జైలు శిక్ష, రెండవ ముద్దాయి డి .ఎస్ . నాగరాజు బాబు కి 1 సం. జైలు శిక్ష, 10 వేల రూపాయల జరిమానా, చెల్లించని యెడల 6 నెలల, జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అభినందించారు.



## సెలవు ఇవ్వలేదని ఏఎన్ఎం ఆత్మహత్యాయత్నం


**టీ మీడియా, ఫిబ్రవరి 22,చాపాడు :**

కడప జిల్లా చాపాడు మండలలోని నక్కల దీన్నే పిహెచ్ సి పరిధిలోని అయ్యవారిపల్లె సచివాలయ ఏఎన్ఎం కే సింధు శనివారం పీహెచ్ సి ఆవరణలో గాజుతో చేయి కోసుకొని ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడింది. వివరాల్లోకి వెళితే ఏఎన్ఎం సింధుకు 24న సోమవారం నుంచి శ్రీ వెంకటేశ్వర ఓపెన్ యూనివర్సిటీ మూడవ సంవత్సరం పరీక్షలు ఉన్నాయి. ఈ సందర్భంగా గత రెండు రోజుల నుంచి వైద్యాధికారి కావ్య మాధురిని సెలవు అడుగగా ఎమ్మెల్యే హెచ్ పి ఉష అనుమతి ఇస్తే సెలవు ఇస్తానని లేదంటే సెలవు లేదని తెలిపారు. ఎమ్మెల్యే హెచ్ పి ఉషాను సెలవు అడుగగా నాకు ఎలాంటి సంబంధం లేదని నీవు సెలవుపై వెళితే పనులు ఎవరు చేస్తారని తెలిపారు. వైద్యాధికారి కావ్య మాధురి నీకు ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగం ఉన్నది డిగ్రీలు అవసరమా పరీక్షలు ఎప్పుడైనా రాసుకోవచ్చు సెలవు ఇవ్వలేని తేల్చి చెప్పారు. దీనితో మనస్థాపానికి గురైన ఏఎన్ఎం చేతికి ఉన్న గాజులతో కోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేపట్టినది. సాయంత్రం 3.40 గంటలకే సిబ్బంది పిహెచ్ సీ మూత వేసి వెళ్ళిపోయారు. స్థానికులు గుర్తించి వైద్య చికిత్స కోసం తరలించారు. చాపాడు మండల పరిధిలో ఏఎన్ఎం లకు గత కొన్ని నెలలుగా ఉన్నతాధికారులు శెలవులు ఇవ్వకుండా వేధిస్తున్నట్లు తెలుస్తున్నది. సర్వేల పేరుతో సెలవులు ఇవ్వకుండా ఎంతటి అవసరమున్న పనులు చేసుకోవాల్సిందేనని ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తున్నది. గత నెలలో ఈ ఏఎన్ఎం తన కుమారునికి ఆరోగ్యం సరిగా లేదని శెలవు అడిగినప్పటికీ ఇవ్వకపోవడంతో కడప డిఎంహెచ్ ఓ దగ్గరికి వెళ్లి సెలవు మంజూరు చేయించుకున్నట్లు తెలుస్తున్నది. వైద్యులు, ఎంఎల్ హెచ్ పీలతో ఇబ్బందులు పడుతున్నామని బాధితురాలు పేర్కొన్నది.

## తమిళ భాష విషయం ఆటలొద్దు

- కేంద్రానికి కమల్ హాసన్ హెచ్చరిక

**టీ మీడియా, ఫిబ్రవరి 22, చెన్నై :**



తమిళులు భాష కోసం ప్రాణాలు వదిలారని, ఈ విషయంలో తమతో ఆటలొద్దని ప్రముఖ సినీనటుడు మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎమ్) అధినేత కమల్‌హాసన్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎమ్ఎన్ఎమ్ పార్టీ 8వ వ్యవస్థాపక దినం సందర్భంగా కమల్ హాసన్ మాట్లాడుతూ %ొ% తమిళులకు భాష చాలా ముఖ్యమైనదని అన్నారు. తమతో ఈ విషయంలో ఆటలొద్దు అని హెచ్చరించారు. భాష కోసం ప్రాణాలు కూడా వదిలేశామని, తమ పిల్లలకు కూడా ఏ భాష కావాలో తెలుసునని, ఏ భాష కావాలో ఎంపిక చేసుకునే జ్ఞానం వారికి ఉంది అని పరోక్షంగా కేంద్రం తీసుకువచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపీ)ని ఉద్దేశించి కమల్ చురకలంటించారు. తమిళనాడులో రెండు భాషల విధానం అమలులో ఉండగా %ొ% ఎన్ఈపీ కింద హిందీతో కలిపి మూడు భాషల విధానాన్ని అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. దీనిని అధికార డీఎంకే తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఎన్ఈపీ అమలు చేయకపోతే తమిళనాడుకు రావాల్సిన రూ.2152 కోట్ల సమగ్రశిక్షా అభియాన్ నిధులు నిలిపివేస్తామని కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రదాన్ ఇప్పటికే హెచ్చరించారు. ప్రదాన్ చేసిన వ్యాఖ్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి స్టాలిన్ ఇప్పటికే ప్రధాని మోడికి లేఖ కూడా రాశారు. ఈ లేఖపై ప్రదాన్ తిరిగి స్పందించారు. తమిళనాడు ప్రభుత్వం రాజకీయాలు వదిలేసి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచించాలని సూచించారు. ఈ విషయమై తాజాగా ప్రధాని మోడి కూడా పరోక్షంగా స్పందించారు. దేశంలో భాషల పట్ల శత్రుత్వం సృష్టించొద్దని చెప్పారు.


## లేని శాఖకు 20 నెలలుగా మంత్రి

- పంజాబ్‌లో కొనసాగిన ఆప్ నేత కుల్దీప్‌సింగ్ ధలివాల

**టి మీడియా, ఫిబ్రవరి 22,ఢిల్లీ :**



ఇదెక్కడి వింత. పంజాబ్‌లో ఉనికిలో లేని ఓ శాఖకు ఆప్ పార్టీకి చెందిన ఓ మంత్రి బాధ్యతలు నిర్వహించారు. ఈ విషయాన్ని దాదాపు 20 నెలల తర్వాత పంజాబ్ ప్రభుత్వం గుర్తించింది. దానిని సవరించేందుకు ఇచ్చిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెలుగుచూసిం ది. దీనిపై బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది.2022 మార్చి నెలలో పంజాబ్‌లో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆప్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా2023 మే నెలలో కుల్దీప్‌సింగ్ ధలివాల్‌కు 2 శాఖలు కేటాయించింది. ఆయనకు ఎన్ఆర్ఐ వ్యవహారాలు, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలు అప్పగించింది. 2024లో చివర్లో మరోసారి పునర్వ్యవస్థీకరణ చేసింది. ఇందుకోసం ప్రభుత్వం ఓ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. తాజాగా దానిని సవరించింది. కుల్దీప్‌సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అనే శాఖ ఉనికిలో లేకపోవడం వల్ల సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తున్నట్లు అందులో పేర్కొంది.ఈ విషయంపై బీజేపీ విమర్శలు గుప్పించింది. పంజాబ్‌లో పాలనను ఆప్ ఒక జోక్‌గా మార్చింది. ఉనికిలో లేని శాఖకు 20 నెలలుగా ఆ మంత్రి బాధ్యతలు నిర్వర్తించారు. అలాంటి ఒక శాఖను తన మంత్రి నిర్వహిస్తున్నారనే విషయం సీఎంకు కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో ఆలోచించుకోండి" అని మండిపడింది.



## ఊపందుకున్న లే అవుట్ల

# క్రమబద్ధీకరణ

### సబ్‌రిజిస్ట్రార్ వద్దే ఫీజు, రిజిస్ట్రేషన్

**టీ మీడియా, ఫిబ్రవరి 22, హైదరాబాద్, :**

పురపాలక సంఘాలు, కార్పొరేషన్లు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు(ఎల్?ఆర్ఎస్?) సంబంధించిన ప్రక్రియ మొదలైంది. ఎల్?ఆర్ఎస్? ఫీజులో 25 శాతం వరకు రాయితీ ఇస్తుండటం ప్లాట్ల యజమానులకు పెద్ద ఊరట. ముఖ్యంగా హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ పరిధిలో భారీ సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా సర్కారు ఉత్తర్వులు జారీ చేయడంతో వీటి రిజిస్ట్రేషన్లు ఊపందుకోనున్నాయి.

**రాయితీ పొందేందుకు అర్హులు**

26 ఆగస్టు 2020కు ముందు ఎల్?ఆర్?ఎస్?(అక్రమ లేఅవుట్లను ఈ స్కీం) కింద క్రమబద్ధీకరిస్తారు. అయితే లేఅవుట్‌లోని ప్లాట్లలో కనీసం 10 శాతం ఇప్పటికే విక్రయించి ఉండాలి. అలాంటి లేఅవుట్‌లో ఇప్పటికే రూ.1000 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారు ఇప్పటి వరకు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోని వారు సైతం క్రమబద్ధీకరణ చేసుకోవచ్చు.

**ఫీజు ఎక్కడ చెల్లించాలి :**

సంబంధిత ప్రాంతంలోని సబ్ రిజిస్ట్రార్ అధికారి వారి కార్యాలయంలో ఫీజును చెల్లించి ప్రక్రియ పూర్తి చేసుకునే వీలు కల్పించారు. ఇలాంటి ప్లాట్లకు సంబంధించిన వివరాలను సబ్ రిజిస్ట్రార్ నిర్దేశిత ఫార్మాట్‌లో సేకరించి ప్రాసెసింగ్ కోసం ఎల్ఆర్ఎస్ పోర్టల్‌కు పంపనున్నారు. రిజిస్ట్రేషన్ చేసే ముందు సంబంధిత లేఅవుట్ లేదా అందులో ప్లాట్లు చెరువుల ఎఫ్‌టీఎల్(ఫుల్? ట్యాంక్ లెవల్), బఫర్ జోన్‌తోపాటు నిషేధిత జాబితా, ఇతర ఎలాంటి వివాదంలో లేవని నీటిపారుదల శాఖ(ఇరిగేషన్ డిపార్ట్?మెంట్), రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు నిరంభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) ఇవ్వాలి. దీన్నే లెవల్-1 అనుమతుల కింద భావిస్తారు.ఎల్?ఆర్?ఎస్? రాయితీ ఎలా ఇస్తారంటే : ఎల్ఆర్ఎస్(అక్రమ లేఅవుట్లను ఈ స్కీం) కింద 31.3.2025 లోపు, అంతకుముందు ఫీజు చెల్లించిన వారికి క్రమబద్ధీకరణ ఫీజు, ఓపెన్ స్పేస్ ఛార్జీల్లో 25 శాతం రాయితీ ఇస్తారు. ఇప్పటికే కొంత రుసుము చెల్లించిన వారు సైతం పెండింగ్ మొత్తంలో రాయితీ మినహాయించుకొని మిగతా సొమ్ము చెల్లించే అవకాశాన్ని కల్పించారు.

**ఫాం ల్యాండ్స్‌కు వర్తిస్తుందా :**

2020 ఆగస్టు 26 కంటే ముందు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అభివృద్ధి చేసి అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వాటినే అక్రమ లేఅవుట్‌గా పరిగణిస్తున్నారు. డ్రైనేజీ, కరెంటు స్తంభాలు, కంకర, బీటీ రోడ్లు లాంటి మౌలిక వసతులు తప్పనిసరి. ఇలాంటి లేఅవుట్?లలో ప్లాట్లకు మాత్రమే అవకాశం ఉంది.మాస్టర్‌ప్లాన్‌లో తప్పులతో ఆగిన వాటి పరిస్థితి ఏమిటి? : మాస్టర్? ప్లాన్?లో జరిగినటువంటి తప్పులతో క్రమబద్ధీకరణకు నోచుకోని ప్లాట్ల విషయంలో ఇప్పటికే అధికారులు వాటిని సరిచేశారు. ఇంకా ఎక్కడైనా ఉంటే ఆ వివరాలతో అధికారులను సంప్రదిస్తే వాటిపై చర్యలు చేపడతారు.